వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం

- బీఆర్ఎస్ గద్వాల నియోజకవర్గ నాయకుడు బాసు హన్మంతు

గట్టులోని కొనుగోలు కేంద్రంలో వడ్లను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ గద్వాల నియోజకవర్గ నాయకుడు బాసు హన్మంతు

గట్టు, మే 2 : ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు స్పష్టంగా కనబడుతోందని బీఆర్ఎస్ గద్వాల నియోజకవర్గ నాయకుడు బాసు హన్మంతు విమర్శించారు. గట్టు పీఏసీఎస్ ఆవరణలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గన్నీ బ్యాగులు అందుబాటులో లేకపోవడంతో రైతులు కొనుగోలు కేంద్రం వద్ద పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొద్దిరోజుల కిందట కురిసిన వర్షానికి ధాన్యం తడిసిందన్నారు. అకాల వర్షాలు, వడగండ్ల వానలు వస్తాయేమో అనే భయంతో రైతులు తక్కువ ధరకు దళారులకు ధాన్యాన్ని అమ్మే పరిస్థితి దాపురించిందని విమర్శించారు. గతేడాది వానకాలంలో 1.53 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం 52వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోసి చేసి చేతులు దులుపుకుందని ఎద్దేవా చేశారు. రుణమాఫీని సగం మంది రైతులకు మాత్రమే వర్తింపచేసి, రైతుబంధును మూడెకరాల వరకే ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే రోజుల్లో ప్రజల తిరస్కరణకు గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామునాయుడు, శ్రీరాములు, రాజు నాయుడు, కొళాయి భాస్కర్, తిమ్మప్ప, మద్దిలేటి, నర్సింహులు, కృష్ణ, గంగాధర్, గోవర్ధన్, నర్సింహులు, పరశురాములు, కావలి రాముడు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను గాలికొదిలేసిన సర్కారు

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వపల్లయ్య

మాట్లాడుతున్న కుర్వపల్లయ్య

అలంపూర్ చౌరస్తా, మే 2 : రాష్ట్రంలో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసిందని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వపల్లయ్య అన్నారు. శుక్రవారం ఉండవల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మండలంలోని ప్రగటూర్ గ్రామంలో రైతుల గడ్డివాములు దగ్ధమవ్వడం చాలా బాధాకరమన్నారు. పశువులు తినేమేతను కూడా దుర్మార్గంగా కొంత మంది దుండగులు నిప్పంటించడం సరికాదన్నారు. 12 మంది రైతుల సంబంధించి 18గడ్డివాములు, పైపులు, వ్యవసాయ పనిముట్లు ఇలా కాలి బూడిదైన రేవంత్‌సర్కార్ ఇంతవరకు ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులను పట్టించుకోకుండా రైతుల ఆత్మహత్యలు చేసుకుని చనిపోతే కూడా పరామర్శించలేని పరిస్థితిలో ఉందన్నారు. ప్రగటూర్ జరిగిన దుర్ఘటనకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే బాధిత రైతులకు సాయం చేయాలని డిమాండ్ చేశారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

దగ్ధమైన గడ్డివాములను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

అలంపూర్ చౌరస్తా, మే 2 : ఉండవెల్లి మండలం ప్రాగటూర్ గ్రామంలో అగ్ని ప్రమాదానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి అన్నారు. గురువారం అర్ధరాత్రి 12మంది రైతుల గడ్డివాములు దగ్ధమైన సమాచారం తెలుసుకుని ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించామన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మినపపొట్టు, కందిపొట్టు, పెసరపొట్టు, బుడ్డలకట్టే, పైపులు, ఎద్దులబండ్లు, వ్యవసాయ పరికరాలు ఇలా మొత్తం కాలి బూడిదయ్యాయన్నారు. దీంతో రూ.27లక్షల పైనే ఆస్తి నష్టం వాటిల్లిందన్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పరిహారం అందేవిధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దేవదాస్, సింగరాజు, మద్దిలేటి, ఈదన్న, వెంకటేశ్వర్లు, మధు, రంగన్న, చిన్నరాయుడు, హుస్సేన్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు

వనపర్తి టౌన్, మే 2 : కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో రాజు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే 20వ తేదీన రాష్ట్రంలోని అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమ్మెను విజయవంతం చేసే బాధ్యత కార్మిక వర్గంపైన ఉందన్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, సునీత, సహాయ కార్యదర్శులు ఆర్.ఎన్ రమేష్, సూర్యవంశం రాము, సీఐటీయూ జిల్లా కోశాధికారి శారద, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నారాయణమ్మ, రాములు, శ్రీనివాసులు, జ్యోతి, కవిత, బాలకిష్టమ్మ, పార్వతమ్మ, నిర్మల పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, GANESH, S/o. Krushna Murthy, R/o. 1-10-38/A/1, Near Shivalayam Road, Shashab Gutta, Mahabubnagar, TS. Changed My Name as C N GANESH, S/o. Krushnamurthy.

NT-342904

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

'భూ భారతి' సదస్సులు నిర్వహించాలి

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

వనపర్తి టౌన్, మే 2 : మే 5వ తేదీ నుంచి ప్రతి జిల్లాలో ఒక పైలట్ మండలంగా తీసుకొని భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి అన్ని సమస్యలు పరిష్కరించాలని పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. శుక్రవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి భూ భారతి, ఇందిరమ్మ ఇల్లు, నీట్ పరీక్షల నిర్వహణపై కలెక్టర్లతో వీసీ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ భారతి చట్టాన్ని రాష్ట్రంలోని 4 మండలాలను పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని ప్రజల భూ సమస్యలు పరిష్కరించారన్నారు. అదే స్ఫూర్తితో మే 5 నుంచి అన్ని జిల్లాల్లో ఒక్కో మండలంగా తీసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లపై మాట్లాడుతూ గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీ ద్వారా సూచించిన జాబితాను ప్రత్యేక అధికారుల ద్వారా స్క్రూట్నీ చేయించి పేలను మాత్రమే లబ్ధిదారుడిగా గురించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు రాళ్లతో బేస్‌మెట్ కట్టుకున్నా లేక పిల్లర్లు వేసినా అమోదించాలని కానీ 600 చదరపు అడుగుల్లోపే నిర్మించాల్సి ఉంటుందన్నారు. నిర్మాణ పురోగతిని బట్టి డబ్బులు వెంటనే మంజూరు చేస్తారని తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలు బాధ్యత రెవెన్యూ అధికారులపైనే ఉందని అందువల్ల చాలా జాగ్రత్తగా నిబంధనలకు అనుగుణంగా మాత్రమే పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. వీసీలో పాల్గొన్న కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో గోపాల్‌పేట మండలాన్ని పైలట్ మండలంగా గుర్తించినట్లు తెలిపారు. మండలంలోని 9 గ్రామ పంచాయతీల్లో ఉన్న భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించేందుకు రెండు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 9నుంచి సాయం త్రం 4గంటల వరకు నిర్దేశించుకున్న గ్రామంలో కూర్చొని ప్రజల నుంచి భూ సమస్యల దరఖాస్తులు తీసుకుంటారని తెలిపారు. ప్రభుత్వం ద్వారా నిర్ణీత నమూనాలో ద రఖాస్తులు గ్రామంలో ముందుగానే పంచుతారని వాటిని పూరించేందుకు ఇద్దరు ఉద్యోగులను కూడా ఏర్పాటు చేయనున్న ట్లు తెలిపారు. గ్రామానికి సంబంధించిన అన్ని భూ రికార్డు లు, మ్యాప్‌లు వెంట తీసుకెళ్లాలని, అప్పటికప్పుడు పరిష్కరించదగినవి అక్కడే పరిష్కరించాలని తాసీల్దార్లను ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లపై మాట్లాడుతూ చాలా మండలాల్లో , మున్సిపాలిటీలలో ప్రత్యేక అధికారుల ద్వారా స్క్రూట్నీ అనంతరం జాబితా తీసుకున్నట్లు తెలిపారు. జాబితాను ఇన్‌చార్జి మంత్రి ఆమోదంతో లబ్ధిదారులకు ఇందిర మ్మ ఇంటి ఉత్తర్వు కాపీ అందజేస్తారని తెలిపారు.

నిబంధనలు పాటిస్తేనే ఆమోదం : కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, మే 2 : కొత్తగా ఏర్పాటు చేసే లే అవుట్‌ల్లో ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని నిబంధనలు పాటిస్తేనే కమిటీ ద్వారా ఆమోదం పొందుతుందని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన లే అవుట్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో వివిధ మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన లే అవుట్‌లను దస్తావేజులు, గూగుల్ ఎర్త్ ద్వారా పరిశీలించి అన్ని అర్హతలు ఉన్న లే అవుట్‌లను ఆమోదించారు. ఇరిగేషన్ కెనాల్, ముంపు, నాలా సమస్యలు లేకుండా నిబంధనల ప్రకారం రోడ్లు, ఖాళీ స్థలం, పార్కింగ్ ఉన్న లే అవుట్‌లను మాత్రమే కమిటీ ద్వారా ఆమోదిస్తామని తెలిపారు. రోడ్లు 10 శాతం ఖాళీస్థలం ప్రభుత్వం పేరున రిజిస్టర్ చేయాల్సి ఉంటుందని, అదేవిధంగా రోడ్లు, డ్రైన్, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఒక్కో లే అవుట్ గూగుల్ మ్యాప్ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించి ఇరిగేషన్, మున్సిపల్ అధికారి, రోడ్లు భవనాల ఇంజినీర్, టౌన్ ప్లానింగ్ అధికారుల అభిప్రాయం అభ్యంతారాలు తెలుసుకొని కమిటీ ఆమోదించడం లేదా తిరస్కరిస్తదని చెప్పారు. కమిటీ ముందు మొత్తం 6 లే అవుట్‌లు పరిశీలనకు రాగా నిబంధనల ప్రకారం అన్ని సరిగ్గా ఉన్న 4 లే అవుట్‌లు ఆమోదించిగా మిగిలిన రెండు పెండింగ్‌లో పెట్టినట్లు కలెక్టర్ తెలిపారు.

వీసీలో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు, అధికారులు

మంజూరైన ఇళ్లు త్వరగా గ్రౌండింగ్ అయ్యే విధంగా చూడాలి

వనపర్తి టౌన్, మే 2 : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మొదటి విడుతలో మంజూరైన ఇళ్లు త్వరగా గ్రౌం డింగ్ అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి తాసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వీసీ నిర్వహించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణంపై సమీక్ష నిర్వహించారు. మొదటి విడుతలో ప్రతి మండల నుంచి ఒక్కో గ్రామానికి పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని 1300మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారని, కానీ ఇప్పటి వరకు కేవలం 414మంది లబ్ధిదారులు మాత్రమే నిర్మాణం ప్రారంభించుకున్నారని, వాటిలో 94 బేస్‌మెంట్ వరకు పూర్తయ్యాయని, 54 ఇళ్లకు మొదటి విడుత బిల్లు పేమెంట్ అయినట్లు తెలిపారు. ఎవరైతే ఇప్పటి వరకు నిర్మాణ పనులు ప్రారంభంచుకోలేదో వారితో రేపు సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ఎవరైనా మాకు ఇష్టం లేదు అంటారో వారి నుంచి లిఖిత పూర్వకంగా రాయించుకోవాలని ఆదేశించారు. ఇష్టం లేని వారి స్థానంలో ఇతర పేద కుటుంబాలకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఈ ప్రక్రియ మే 10 నాటికి పూర్తి కావాలని ఆదేశించారు. రెండో విడుతలో భాగంగా ఇందిరమ్మ కమిటీలు ఇచ్చిన నివేదిక ఆధారంగా లక్ష్యం మేరకు ప్రత్యేక అధికారులు స్క్రూట్నీ చేసిన జాబితాను కలెక్టర్ లాగిన్‌కు పంపించాలని ఆదేశించారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్‌చార్జి యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, హౌసింగ్ పీడీ పర్వతాలు, డీఈ వీటోబా, తాసీల్దార్లు , మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు,ఆర్ అండ్ బీ అధికారులు, టీపీవోలు, లే అవుట్ యజమానులు, ప్లానర్‌లు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

'భూ భారతి' అమలుకు పైలట్ ప్రాజెక్టుగా ఇటిక్యాల

- కలెక్టర్ సంతోష్

గద్వాల, మే 2 : భూ భారతి చట్టం అమలుకు ఈనెల 5నుంచి 16వ తేదీ వరకు ఇటిక్యాల మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని, తాసీల్దార్లు సిద్ధంగా ఉండి ప్రజల భూ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో భూభారతి చట్టం, రెవెన్యూసదస్సులపై సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన గోపల్‌దిన్నె, 6నవావిలాల, 7నపెద్దదిన్నె, 8న సాతర్ల, 9మొగిలిరావుల చెర్వు, 12న షా బాద్, 13న ఇటిక్యాల, 14న చాగాపురం, 15న మునగాల, 16న ఉదండాపూర్ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి భూ సంబంధిత దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్టుగా మండలాన్ని ఎంపిక చేసిన తరుణంలో అసవరమైన సిబ్బంది, పత్రాలు, రిజిష్టర్లు మొదలైనవి ముందుగానే సిద్ధం చేయాలని తాసీల్దార్లకు ఆదేశించారు. ప్రతి గ్రామం వారీగా మొత్తం సర్వే వివరాల జాబితాను తయారు చేసి అందుబాటులో ఉంచాలని సూచించారు. సమస్యలు కేటగిరీల ఆధారంగా పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజల భూ సమస్యలపై స్వయంగా దరఖాస్తులు తీసుకోవాలని, ప్రతి దరఖాస్తు సమగ్రంగా పరిశీలించేలా తాసీల్దార్లు ప్రత్యేకశ్రద్ధ చూపి పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను ప్రతి రోజూ ఆన్‌లైన్‌లో నమోదు చేసి రోజువారీగా వాటిని నవీకరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శుల సహకారంతో కార్యక్రమంపై ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిఒక్కరూ అవకాశాన్ని వినియోగించుకునేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, తాసీల్దార్ వీరభద్రప్ప, అధికారులు నందిని పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

గద్వాల అర్బన్, మే 2 : పదో తరగతి ఫలితాల్లో 600 మార్కులకు గానూ 566మార్కులు సాధించి మంచి ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని అక్షయను కలెక్టర్ సంతోష్ శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అత్యుత్తమ స్థాయిలో రాణించగలరన్నారు. విద్య ద్వారా బాలికల సాధికారత పెరుగుతుందని, విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని తెలిపారు. పాఠశాలలోని ఉపాధ్యాయులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జహీరుద్దీన్, సిబ్బంది ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

హాస్టల్ వెల్ఫేర్ అధికారులకు అభినందన

గద్వాల అర్బన్, మే 2 : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) ద్వారా ఎంపికైన 10 మంది హాస్టల్ వెల్ఫేర్ అధికారులను కలెక్టర్ సంతోష్ అభినందించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను శుక్రవారం ప్రభుత్వ హాస్టల్ వెల్ఫేర్ అధికారులు గ్రేడ్-2కు ఎంపికైన అభ్యర్థులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టళ్లలో విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల భద్రత, ఆహారం, వసతి తదితర విషయాలపై దృష్టి సారించి పని చేయాలన్నారు. నియామక పత్రాలు అందుకున్న వారికి వివిధ ప్రాంతాల్లో హాస్టళ్లలో బాధ్యతలు అప్పగించబడ్డాయని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అధికారి సరోజమ్మ ఉన్నారు.

ప్రభుత్వ భూమి స్వాధీనం

మానవపాడు, మే 2 : హరిజనులకు కేటాయించిన భూమిని ఆక్రమించుకుని అనుభవిస్తున్న వారినుంచి అధికారులు తిరిగి స్వాధీన పర్చుకున్నారు. మండలంలోని నారాయణపురం శివారులోని సర్వే నెంబర్ 36లో 9ఎకరాల 25గుంటల భూమిని హరిజనులకు గతంలో సీలింగ్ పట్టా మంజూరు చేశారు. ఆ భూమిలో 2ఎకరాల 38 గుంటల భూమిని శ్రీ రాఘవేంద్రస్వామి అనే వ్యక్తి శ్రీరాఘవేంద్రస్వామి ట్రస్టు పేరున కొనుగోలు చేసి రెవెన్యూరికార్డుల్లో నమోదు చేసుకున్నారు. ప్రభుత్వ భూముల బదలాయింపు నిషేధిత చట్టం 1977ప్రకారం ఈ భూమిని ఆక్రమించుకున్న వారికి, స్వాధీనపర్చిన వారికి చట్టంలోని సెక్షన్‌లోని నియమ నిబంధనలు అనుసరించి ఫాం 1, 2 నోటీసులు జారీ చేశారు. నోటీసుని గడువు ముగిసిన తదుపరి కలెక్టర్ ఆదేశానుసారం సర్వేనెంబరు 36లోని 2ఎకరాల 38గుంటల భూమిని తిరిగి స్వాధీన పర్చుకున్నట్లు తాసీల్దార్ జోషి, శ్రీనివాస శర్మ తెలిపారు. వారివెంట డిప్యూటీ తాసీల్దార్ ధరణిషా ఉన్నారు.

రైతులకు ప్రత్యేక నెంబర్లు

మల్దకల్, మే 2 : దేశంలో ఉన్న ప్రతి రైతుకూ ఒక ఫార్మర్ రిజిస్ట్రేషన్ నెంబర్‌ను కేంద్ర ప్రభుత్వం ఇవ్వనున్నట్లు డివిజన్ వ్యవసాయ అధికారిణి సంగీత లక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక లో రైతులతో శుక్రవారం వీసీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోని ప్రతి పౌరుని కిగుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకకూ 11 నెంబర్లతోకూడిన విశిష్ట సంఖ్యను కే టాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రైతు విశిష్ట సంఖ్యను పొందేందుకు ఆధార్, భూమి పాస్‌బుక్, ఆధార్ లింక్ చేయబడిన మొబైల్ నెంబర్ తీసుకొని సమీపంలోని వ్యవసాయ అధికారి, ఏఈవో సంప్రదించి ఫార్మర్ ఐడీకి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో రాజశేఖర్, ఏఈవో , రైతులు పాల్గొన్నారు.

ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

వనపర్తి టౌన్, మే 2 : ఇంటర్‌లో ఫెయిల్ అయిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ అదిత్య ఆదేశానుసారం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నట్లు ఇంటర్ జిల్లా విద్యాధికారి ఎర్ర అంజయ్య తెలిపారు. జిల్లాలోని 12 ప్రభుత్వ కళాశాలల్లో ఒకటి నుంచి మూడు సబ్జెక్టుల వరకు ఫెయిలైన విద్యార్థులు ఫస్టియర్‌లో 488 మంది, సెకండియర్‌లో 237మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వీరికి ప్రతి రోజూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

క్రీడాకారులకు వేసవి శిక్షణ తరగతులు

మల్దకల్, మే 2 : మండలంలోని ఎల్కూర్ గ్రామంలో క్రీడాకారులకు వేసవి శిక్షణ తరగతులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు నాగరాజు మాట్లాడుతూ నేటి నుంచి ఈనెల చివరి వరకు నెల రోజుల పాటు శిక్షణ శిబిరాలు ఉంటాయని అన్ని గ్రామాల విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

కరెంట్ తీగలు తగిలి గడ్డిట్రాక్టర్ దగ్ధం

అలంపూర్,మే 2 : మండలంలోని లింగనవాయి గ్రామంలో పశుగ్రాసంతో వెళ్తున్న ట్రాక్టర్‌కు విద్యుత్ తీగలు తగిలి గ్రాసం దగ్ధమైన ఘటన చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన వెంకట్రాముడు కర్నూల్ జిల్లా ఆత్మకూరు గ్రామం నుంచి పశువుల గ్రాసం కొనుగోలు చేసి ట్రాక్టర్‌పై తీసుకువస్తున్నాడు. గ్రామంలో ప్రవేశించిన తర్వాత అడ్డరోడ్డుపై రెండు విద్యుత్ స్తంభాల మధ్య కిందకు వేలాడుతున్న కరెంట్ తీగలు గడ్డికి తగిలి మంటలు చెలరేగి గడ్డిట్రాక్టర్ దగ్ధమైంది. డ్రైవర్ అప్రమత్తమై ట్రాకర్ వదిలి కిందకు దిగడంతో ప్రాణనష్టం కాలేదు. వీటి విలువ సుమారుగా రూ.40వేల వరకు ఉంటుందని గ్రామరైతులు పేర్కొన్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదాలు జరుగుతున్నాయని జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఈదన్న ఆరోపించారు. ఇకముందైన విద్యుత్ ప్రమాదాలు కాకుండా తగుచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వ్యక్తిపై దాడి : కేసునమోదు

అలంపూర్, మే 2 : ఇద్దరు వ్యక్తులు ఘర్షణ పడి వ్యక్తికి గాయాలైన ఘటన మండలంలో చోటుచేసుకున్నది. ఎస్సై వెంకటస్వామి వివరాల మేరకు.. మండలంలోని ర్యాలంపాడు గ్రామంలో హరిజన ఖాసీం, తెలుగు పరుశరాం ఇద్దరు వ్యక్తులు ఘర్షణ పడ్డారు. సంఘటనలో హరిజన ఖాసీంకు రక్తగాయాలయ్యాయని తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పరుశరాంపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు. వీరిమధ్య గతంలో మనస్పర్థల కారణంగా ఘర్షణ చోటు చేసుకున్నట్టు పేర్కొన్నారు.

ఉచిత శిక్షణ వినియోగించుకోవాలి

గద్వాల రూరల్,మే 2: పాలిసెట్-2025 దరఖాస్తు చేసిన వారికి నేటి నుంచి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిల్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ ప్రకటనలో తెలిపారు. గణితం, భౌతిక, రసాయన శాస్త్రాలలో ప్రతి సబ్జెక్టు గంట చొప్పున శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. వివరాలకు శ్రీనివాస్‌రావు 6301529448 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

వ్యాయామాన్ని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలి

- ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, మే 2 : వ్యాయామాన్ని జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శుక్రవారం పోలీసు అధికారులు, సిబ్బందికి ఆరోగ్య సమస్యలపై డాక్టర్ భాగస్వామ్యంతో దృశ్యశ్రవణ మాధ్యమం సంభాషణ నిర్వహించారు. జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్యంగా ఉండటానికి క్రమం తప్పకుండా సమయం దొరికినప్పుడల్లా వాకింగ్, రన్నింగ్, యోగా, వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. చిన్నతనంలోనే షుగర్, బీపి, థైరాయిడ్ లాంటి రకరకాల వ్యాధులతో మానవుని జీవితం ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో ప్రతిఒక్కరూ వ్యాయామంపై శ్రద్ధ పెట్టాలని, మార్నింగ్ , ఈవెనింగ్ వాకింగ్ ముఖ్యమని అన్నారు. అనంతరం డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో భాగంగా తమ ఆరోగ్యాన్ని పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. 40 ఏండ్లు పైబడిన ప్రతిఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి డాక్టర్లను సంప్రదించి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ ఉమా మహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేశ్, డీసీఆర్బీ ఎస్సై తిరుపతిరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసాచారిని సన్మానిస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను అభినందించిన ఎస్పీ

జిల్లాలోని వివిధ కేసుల్లో నేరస్తులకు శిక్షణ పడడంలో కృషి చేసిన పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసాచారి, కోర్టు లైజనింగ్ అధికారి హెడ్ కానిస్టేబుల్ సత్యంను శుక్రవ